ప్రజల మాట ప్రగతి బాట

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం



ర్యాలీగా వస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు


కట్టమైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


షాపూర్‌నగర్‌లో బోనాలు, బతుకమ్మలతో మహిళలు


దుండిగల్‌లో ఎమ్మెల్యే నామినేషన్‌కు సైన్యంలా కదిలివస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

# గులాబీమయంగా కుత్బుల్లాపూర్..

- **ఎమ్మెల్యే వివేకానంద్ నామినేషన్ ర్యాలీలో.. అడుగడుగునా జననీరాజనం**
- **వేలాదిగా తరలివచ్చిన నేతలు, అభిమానులు**

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, నవంబర్9: కుత్బుల్లాపూర్ గులాబీమయంగా మారింది. గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన నామినేషన్‌ను దాఖలు చేసేందుకు గులాబీ సైన్యం దుండుగా కదిలివచ్చారు. కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెలంగాణా సంస్కృతి ప్రతిరూపం కట్టమైసమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే వివేకానంద్‌గురువారం నామినేషన్ కు తరళివెళ్లారు. నామినేషన్ వేసిన ప్రతిసారి ఇక్కడినుంచే ర్యాలీ ప్రారంభించడం ఆయనకు ఆనవాయితీగా వస్తోంది. అదే సంప్రదాయం కొనసాగిస్తూ ఈసారి బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుతో కలసి పూజలు చేసి ముందుకు కదిలారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నలుమూలలనుంచి వచ్చిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో సూరారం చెరువుకట్ట పరిసరాలు నిండిపోయాయి. నామినేషన్ పత్రాలు అమ్మవారి పాదాలచెంత ఉంచి పూజించారు. ఆలయ అర్చకులు విజయోస్తని దీవించగా నామినేషన్ పత్రాలతో అక్కడినుంచి బయలుదేరారు.

- నర్సాపూర్ రహదారిలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలు టపాకాయలు పేల్చి, గులాబీ రంగుల పూలను కురిపించారు. క్రేన్ ద్వారా సేఫ్టీబెల్టు ధరించిన ఓ అభిమాని విన్యాసం ఆకట్టుకుంది. గాలిలో వేలాడుతూ బ్యానర్ ప్రదర్శించడం ప్రత్యేకంగా ఆకర్షించింది.
- జీడిమెట్ల డిపో, సబ్‌స్టేషన్ చౌరస్తాలో ర్యాలీకి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. అక్కడినేతలు క్రేన్ సహాయంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు గజమాలతో సత్కరించారు.
- పారిశ్రామికవాడనుంచి కార్మికులు స్వచ్ఛందగా తరలివచ్చి ఆనందం వ్యక్తం చేశారు. కార్యకర్తలు భారీ జెండాలు, ప్లకార్డులు చేపట్టి బీఆర్ఎస్‌దే విజయం అని నినదించారు.
- సాగర్‌హోటల్, ఉషోదయ టవర్స్ ప్రాంతాల్లో బాహుబలి గజమాలలు వేసి నేతలు ఆనందించారు. కార్యక్రమంలో డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ మేయర్లు, చైర్మన్‌లు , కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.
- వేల సంఖ్యలో తరలిరావడంతో కుత్బుల్లాపూర్ చౌరస్తాలో జనసంద్రంగా మారింది. బాలానగర్, మేడ్చల్ జోన్‌ల డీసీపీలు శ్రీనివాస్, షబరీశ్‌లతో పాటు ఏసీపీలు, అదనపు పోలీస్ బలగాలతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.


సూరారం కట్టమైసమ్మ దేవాలయం నుంచి మహార్యాలీగా బయల్దేరిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు


సూరారం నుంచి కుత్బుల్లాపూర్ సర్కిల్ వరకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నామినేషన్ ర్యాలీలో భారీగా బైక్‌ర్యాలీ తీస్తున్న పార్టీ శ్రేణులు

వివేకన్న హ్యాట్రిక్ సాధించడం ఖాయమని క్రేన్ ద్వారా పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభిమాని..



జగద్గిరిగుట్ట నుంచి బైక్‌ర్యాలీతో వస్తున్న కార్పొరేటర్ జగన్ తదితరులు



## కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు

దుండిగల్,నవంబర్9: గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గులాబీమయమైంది. ఎటు చూసిన గులాబీజెండాలు రెపరెపలాడాయి. నియోజకవర్గం పరిధిలో మరో పార్టీకి స్థానమే లేదన్న రీతిలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కదం తొక్కారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేపీ.వివేకానంద్ తన ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి రెండు సెట్ల తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సూరారం కట్టమైసమ్మ దేవాలయం నుండి సర్కిల్ కార్యాలయం వరకు జరిగిన ర్యాలీ నభూతో.. న భవిష్యత్ అన్నరీతిలో కొనసాగింది. నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంటసర్కిళ్ల పరిధిలోని డివిజన్ల నుంచి స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు పెద్దసంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.

**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE AT JANGAON**

**I.A. No. OF 2023**
**IN**
**O.S. No. 1475 OF 2022**

**Between:**
Yerra Raji Reddy .. Petitioner/ Petitioner
AND
Peethala Madhusudhan and another ...Respondents/Defendants

**NOTICE**

**To:**
**R1).** Peethala Madhusudhan, S/o. Yuvaraju, Aged: 35 years, Occu: Govt. Employee, R/o. Plot No. 84, Flat No. 103, Sriram Enclave, Ranga Nagar Colony, Near Ramalayam Temple, HMT Road, Chinthal, Quthbullapur, Hyderabad.

Please take notice that the petitioner has filed suit under section 26 R/w order VII Rule -1 of C.P.C. against you. The above case is posted on 16-11-2023 for appearance. Therefore you are hereby informed to appear before the Hon'ble Principal Junior Civil Judge at Jangaon on 16-11-2023 at 10:30 A.M., without fail either, in person or through an advocate filing which the matter will be decided in your absence.

"By the order of the Hon'ble Court"
Jangaon,
Date: 09-11-2023.
Sd/- **N.B. KISHAN GOUD,** B.A., LL.B.
Advocates,
H.No. 1-5-59/1, Girinigadda, Wadlakonda Road, Jangaon Town & Dist.,
Cell: 99598 08934.


గండిమైసమ్మ చౌరస్తా నుంచి మహార్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## అభివృద్ధే.. హ్యాట్రిక్ విజయానికి నాంది

కుత్బుల్లాపూర్,నవంబర్9: కుత్బుల్లాపూర్‌లో గులాబీ దండు కదిలింది..కాంగ్రెస్, బీజేపీల గుండెల్లో దడ పుట్టిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో తన నామినేషన్‌ను వేసిన అనంతరం బయటకు వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడారు. కుత్బుల్లాపూర్‌లో గత తొమ్మిదిన్నరేండ్ల కాలంలో చేసిన అభివృద్ధే ఈ ఎన్నికల్లో తన హ్యాట్రిక్ విజయానికి నాంది పలుకుతుందని ధీమా వ్యక్తం చేశాడు. కొన్ని పార్టీల కులాలను, మతాలను అడ్డం పెట్టుకొని ఓట్ల కోసం పాకులాడుతుందని, కానీ బీఆర్ఎస్‌కు కేవలం నియోజకవర్గ అభివృద్ధే మా బలం అని స్పష్టం చేశారు.


కుత్బుల్లాపూర్ సర్కిల్ వద్ద నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై తాను చేపట్టిన ప్రగతియాత్రతోనే తన గెలుపును గుర్తు చేసిందని, జరగబోయే ఎన్నికల్లో కుత్బుల్లాపూర్‌లో గులాబీ జెండాను ఎగురవేసుకోవం ఖాయమన్నారు.

## ఎమ్మెల్యేకు మద్దతుగా ప్రత్యేక ప్రార్థనలు


కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దిగ్విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఆయా మత పెద్దలు

కుత్బుల్లాపూర్,నవంబర్9: ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో విజయఢంకా మోగించాలని ఆశిస్తూ కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆయా కులమతాల పెద్దలు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి ప్రత్యేక దీవెనలు అందించారు. గురువారం నామినేషన్‌ను వేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను హిందు, ముస్లీం, క్రిస్టియన్, బౌద్ద గురువులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ప్రచారంలో భాగమవుతా..



కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వివేకానంద్ గురువారం చేపట్టిన నామినేషన్ ర్యాలీలో దివ్యాంగులు త్రిచక్రవాహనాల్లో మేముసైతం ప్రచారంలో భాగమవుతాం అంటూ కదలివచ్చారు. ఈ సందర్భంగా బౌరంపేట్‌కు చెందిన రాజు అనే దివ్యాంగున్ని పలకరించగా.. 'నన్నెవరూ పిలవకపోయినా వచ్చా.. నెలపాటు నా వాహనంపై తిరుగుతా.. ఓ నెల పింఛన్ ఖర్చుచేస్తా మరో ఐదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సాయం సాధించుకుంటా..' అన్నాడు.

– జగద్గిరిగుట్ట,నవంబర్9